https://epaper.manasamajam.com

Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్

ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02 సంచిక : 73 ఆదివారం 19-07-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం

Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో

నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?

అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...

మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు

9989788438, 9505485656.



## రాహుల్‌ను ప్రధానిని చేయటమే లక్ష్యం

తెలంగాణలో అత్యధిక ఎంపీ సీట్లు గెలుస్తాం

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

గాంధీభవన్‌లో ఇద్దరు నేతల సమావేశం

మిగతా 2లో...

## పోలీసుల కళ్లలో కారం చల్లి..

- అడుగడుగునా అడ్డుకున్న రైతులు
- బహదూర్‌గూడలో భూసేకరణ ఉద్రిక్తం
- ఇక్కడ 650 ఎకరాల భూమిని బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఫెన్సింగ్ వేసేందుకు రెవెన్యూ సిబ్బంది యత్నం
- కారం చల్లి.. కుర్చీలు విసిరిన ఆందోళనకారులు

మిగతా 2లో...

## ప్రభుత్వ శాఖల నుంచి విద్యుత్ బకాయిలు రాబట్టుకోండి

- కరెంటు సరఫరాలో అంతరాయం రాకుండా చూసుకోండి
- పవర్ అంబులెన్స్ సేవలను రాష్ట్రమంతటా విస్తరించాలి
- ఫ్లై ఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటును పరిశీలించండి
- సింగరేణి కొత్త బ్లాక్‌లను సాధించాలి.. ఉత్పత్తి పెంచాలి
- అధికారులతో సమీక్షలో భట్టి



హైదరాబాద్, జూలై 18:
రానున్న రోజుల్లో విద్యుత్ రంగానికి ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కొనేలా అధికారులు ముందుచూపుతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున.. భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టిపరి స్థితుల్లోనూ విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా, ప్రజలకు నాణ్యమైన కరెంటు అందించేందుకు పకడ్బందీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచి ంచారు. శనివారం హైదరాబాద్‌లో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి ఉపముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ప్రజల తాగునీరు, సాగునీటి అవసరాలకు ఆటంకం కలగకుండా విద్యుత్‌ను అందించాలన్నారు. ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని, రెవెన్యూ వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేసి సంస్థల్లో ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించాలని అన్నారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించాల న్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌లో అభివృద్ధి చేసిన మోడల్ సబ్‌స్టేషన్‌ను ఆదర్శంగా తీసుకుని, దక్షిణ డిస్కమ్ పరిధిలోని అన్ని సబ్‌స్టేషన్లను దశలవారీగా ఆధునీకీకరించాలని సూచించారు. హైదరాబాద్‌లోని కొండాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో భూమి కొరత దృష్ట్యా ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు మునిసిపల్ శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.

మిగతా 2లో...

# నోటిఫికేషన్లు ఇచ్చారు.. లీకేజీలతో అమ్ముకున్నారు

## ప్రశ్న పత్రాలను అమ్మి వందల కోట్లు సంపాదించారు

- ఆ పరీక్షలు పూర్తి చేసి నియామక పత్రాలు ఇవ్వలేదు
- నిరుద్యోగుల్ని నాడు అసలు మనుషుల్లాగే చూడలేదు
- వారి తల్లిదండ్రుల కళ్లలో మేం ఆనందాన్ని చూశాం
- ప్రతి ఖాళీనీ భర్తీ చేసి నియామక పత్రం అందిస్తాం
- మీ దోపిడీని ప్రజలు మరువలేదు.. తెలంగాణ క్షమించదు
- అందెశ్రీ నా ఆత్మబంధువు.. సీఎంగా నిలబడడానికి స్ఫూర్తి
- పదేళ్లపాటు ఆయన పాట వినిపించకుండా చేశారు
- 'అందెశ్రీ స్మృతి వనం' భూమి పూజ కార్యక్రమంలో సీఎం



మేడ్చల్, జూలై 18:
"మేక తోలు కప్పుకొన్న ఓ తోడేలు ఇవాళ మాట్లాడుతోంది. మీరు నోటిఫికేషన్లు ఇస్తే మా ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని నిస్సిగ్గుగా నడిబజార్లలో మాట్లాడుతున్నావు కదా? ఈరోజు నేను ఒక్కమాట అడుగుతున్నా.. నోటిఫికేషన్లు ఇచ్చి.. ప్రశ్న పత్రాలను జిరాక్స్ సెంటర్లలో పల్లీ బఠాణీల మాదిరిగా అమ్ముకుని వందలాది కోట్ల రూపాయలు సంపాదించుకున్నావు తప్పితే.. ఆ పరీక్షలు పూర్తి చేసి పిల్లలకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలనే ఆలోచన నీ కుటుంబానికి వచ్చిందా? నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా ఆలోచించారా? వారిని అసలు మనుషుల్లా చూశారా? మానవీయ కోణంలో చూశారా?" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆనాడు కవితను, వినోద్‌ను ప్రజలు తిరస్కరిస్తే వెంటనే ఉద్యోగాలు ఇచ్చారని, కానీ, తెలంగాణ బిడ్డల గురించి ఒక్కనాడైనా ఆలోచించారా? అని నిలదీశారు. ప్రజా కవి అందెశ్రీ 65వ జయంతి సందర్భంగా

మిగతా 2లో...

## ట్రంప్ కుటుంబమే లక్ష్యంగా ఇరాన్ భారీ బ్యానర్లు



టెహ్రాన్, జూలై 18 :
అమెరికా, ఇరాన్ దేశాల మధ్య దౌత్యపరమైన వైరం మరోసారి పతాక స్థాయికి చేరింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగర నడిబొడ్డున అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఆయన కుటుంబ సభ్యులను..

మిగతా 2లో...

# యువతకు అండగా ఉంటా


- యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్
- యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ
- తెలంగాణ పరిశ్రమల తరలింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు
- యువతకు అండగా ఉంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ

హైదరాబాద్, జూలై 18:
కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ పేరుతో తెలంగాణ యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. యువ సంగ్రామ సదస్సులో నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యువత ఆశలను వమ్ము చేసిన ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. యువత సమస్యలను తాను అర్థం చేసుకుంటానని, ఒక అన్నగా ప్రతి యువకుడికి అండగా నిలుస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో...



మిగతా 2లో...

## ఉప్పల్ భగాయత్ ఫేజ్-2లో బైక్ రేసర్ల వీరంగం



2

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు..





గుజరాత్: జూలై 18 :
అహ్మదాబాద్‌లోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. రామోల్-గత్రాడ్ రోడ్డులోని కర్మాగారంలో ప్రమాదం జరిగి 8 మంది మృతిచెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల్లో నలుగురిని ఎల్జీ ఆస్పత్రికి తరలించిన సహాయక సిబ్బంది.. మరో ముగ్గురిని అసర్వా సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వస్త్రాల్‌లోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ శిబిరం వెనుకే ఆ ఫ్యాక్టరీ ఉంది. పేలుడు శబ్దం విన్న వెంటనే శిబిరంలోని సిబ్బంది హుటాహుటిన సంఘట నా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక బృందాలు రాకముందే సహాయక చర్యలు ప్రారంభించారు. బాధితులను ఆస్పత్రులకు తరలించడంతో పాటు శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించారు. అనంతరం ఘటనాస్థలికి ఐదు అగ్నిమాపక వాహనాలతో ఫైర్ సిబ్బంది చేరుకున్నారు.

# వాతావరణ మార్పులతో అప్రమత్తం

- సూపర్ ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ
- రైతులు, ప్రజల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్, జూలై 18 : వాతావరణ మార్పుల ప్రభావంతో నిపుణులు పేర్కొంటున్న "సూపర్ ఎల్‌నినో" పరిస్థితులు ఈ ఏడాది రుతుపవనాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున తెలంగాణ ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన వాతావరణ మార్పులపై సదస్సులో ముఖ్యోపన్యాసం చేసిన ఆయన, చారిత్రక వర్షపాతం నమూ నాలు మారిపోతుండటంతో నీటి వనరుల ప్రణాళికలో కొత్త విధానాలను అవలంబించాల్సిన అవసరం ఏర్పడింద న్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వాతావరణ మార్పుల ప్రభావం కనిపిస్తోం దని మంత్రి పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరా లుగా అనుకూల వర్షాలు కురవడంతో జలాశయాలు నిండుగా ఉండి సాగునీరు, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురు కాలేదని, అయితే ప్రస్తుత సీజన్‌లో వర్షపాతం లోపం స్పష్టంగా కనిపి స్తోందన్నారు. జలాశయాల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో పరిస్థితిని అత్యంత జాగ్రత్తగా నిర్వహిస్తున్నామని చెప్పారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై అంతర్జాతీయ శాస్త్రీయ అధ్యయనాలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తితే ఎదుర య్యే సమస్యలను అధిగమించేం దుకు నీటిపారుదల, వ్యవసా యం, తాగునీరు, పౌర సరఫరాల శాఖలు పరస్పర సమన్వ యంతో ముందస్తు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నాయని వెల్లడించారు. సంక్షోభం ఏర్పడిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. వాతావరణ అనిశ్చితి కారణంగా నీటి లభ్యత, సాగు విధానాలు, జలాశయాల నిర్వహణలో మార్పులు చోటుచేసు కుంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. గత అనుభవాల ఆధారం గా కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచు కొని నీటి నిర్వహణ వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

# రాహుల్‌ను ప్రధానిని చేయటమే లక్ష్యం

**తెలంగాణలో అత్యధిక ఎంపీ సీట్లు గెలుస్తాం**

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**గాంధీభవన్‌లో ఇద్దరు నేతల సమావేశం**



**హైదరాబాద్, జూలై 18**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయటమే తమ లక్ష్యమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. జగ్గారెడ్డి పిలుపు మేరకు కోమటిరెడ్డి చాలా సంవత్సరాల విరామం తర్వాత శనివారం రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం గాంధీభవన్‌కు వచ్చారు. ఇద్దరు నేతలు సమావేశమై రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ దేశ ప్రధాని కావాలంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాల్సి ఉంటుందని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి వంటి సీనియర్ నాయకులు ఒక టీమ్‌గా కలిసివచ్చి పనిచేస్తే పార్టీకి మరింత మేలు జరుగుతుందని జగ్గారెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజగోపాల్‌రెడ్డి అత్యంత కీలకమైన నాయకుడని, తెలంగాణ ఉద్యమకాలం నుంచి ఆయన చేసిన పోరాటాలు అసామాన్యమైనవని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఆయన రాజకీయంగా అండగా నిలిచారని ప్రశంసించారు. కాంగ్రెస్ శ్రేణులతో ఆయనకు బలమైన అనుబంధం ఉందని కొనియాడారు. మంత్రి పదవిపై రాజగోపాల్‌రెడ్డి తనదైన శైలిలో స్పందించారు. తాను ఎప్పుడూ పదవుల కోసం ఎదురుచూడలేదని, అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. 'నేను పదవులు అడుక్కునే వ్యక్తిని కాదు. నేను ఫైటర్‌ని. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, రాహుల్‌గాంధీని ప్రధాని పీఠంపై కూర్చోబెట్టడమే మా లక్ష్యం. పదవుల విషయంలో రాహుల్‌గాంధీ నిర్ణయమే మాకు ఫైనల్' అని స్పష్టంచేశారు. తమ భేటీలో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నేతల మధ్య విబేధాల అంశం ప్రధాన ఎజెండా కాదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తుంగతుర్తి రాజకీయాల వ్యవహారాల్లో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేదని, స్థానిక కాంగ్రెస్ నాయకులే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేసినట్లు జగ్గారెడ్డి తెలిపారు. దీనిపై రాజగోపాల్‌రెడ్డి స్పందిస్తూ... ఇలాంటి పంచాయితీలను పరిష్కరించే బాధ్యతను జగ్గారెడ్డికే అప్పగించడం మంచిదని వ్యాఖ్యానించారు. తుంగతుర్తి వివాదం ఇప్పటికే ముగిసిన అంశమని పేర్కొన్నారు.

# పోలీసుల కళ్లలో కారం చల్లి..

## అడుగడుగునా అడ్డుకున్న రైతులు

**శంషాబాద్ రూరల్, జూలై 18**
బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని స్వాధీనం చేసుకునే ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడలోని ఈ భూములకు ఫెన్సింగ్ వేసేందుకు వెళ్లిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని.. ఆ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులు అడుగడుగునా అడ్డుకున్నారు. కొందరు మహిళలు ఏకంగా పోలీసుల పైకి దూసుకువచ్చి.. వారి కళ్లలో కారం చల్లారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని బహదూర్‌గూడలో బుల్లెట్ ట్రైన్ హబ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఇక్కడ సర్వే నం.28, 60లలోని 650 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించింది. అయితే ఈ భూములను దశాబ్దాలుగా స్థానిక రైతులు సాగు చేసుకుంటున్నారు. గతంలో ఈ భూములను తమకు ప్రభుత్వం అసైన్ చేసిందని రైతులు చెబుతున్నారు. కానీ, రికార్డుల్లో అసైన్ చేసినట్లు ఆధారాలు గానీ, పాస్‌పుస్తకాలు గానీ రైతుల వద్ద లేవు. దీనిపై వారు అనేకమార్లు అధికారులకు విన్నవించుకున్నా సమస్య పరిష్కారంకాలేదు. ఈ భూ ములను బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు కేటాయిస్తామని, వాటిని ఖాళీ చేయాలని అధికారులు వచ్చి చెప్పినప్పటి నుంచి రైతులు ఆందోళనలు చేస్తున్నారు.

**ఫెన్సింగ్ మొదలు పెట్టగానే...**
భూములను స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసేందుకు పోలీసు, రెవెన్యూ, హైడ్రా సిబ్బంది కలిపి సుమారు 1000 మంది శనివారం ఉదయం 4గంటలకే బహదూర్‌గూడకు చేరుకున్నారు. భారీ బందోబస్తు మధ్య అక్కడ ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చి వేసి ఫెన్సింగ్ వేస్తుండగా స్థానిక రైతులు వచ్చి అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అక్కడికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేసి నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రానికి పరిస్థితి అదుపులోకి వచ్చిందనుకున్న సమయంలో కొందరు బీజేపీ నాయకులు వచ్చి ఆందోళనకారులకు మద్దతు పలికారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ కూడా రాగా.. వారిని సైతం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సమయంలో టెంట్ వద్ద ఆందోళన చేస్తున్న ఐదుగురు మహిళలు అనూహ్యంగా అక్కడ ఉన్న డీసీపీ యోగేశ్‌గౌతమ్, సీఐ నరేందర్‌రెడ్డి, ఇతర పోలీసుల సిబ్బంది వైపు దూసుకు వచ్చి వారి కళ్లలో కారం చల్లారు. అక్కడ ఉన్న కుర్చీలు విసిరేశారు. దీంతో పోలీసులు, రైతులకు మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి కళ్లలో ఎక్కువ కారం పడటంతో ఆయనను అంబులెన్స్‌లోకి తీసుకెళ్లి చికిత్స అందించారు. కారం చల్లిన వారిలో ముగ్గురు మహిళలను పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు పరారయ్యారు. అనంతరం పోలీసులు వందలాది మంది కార్మికులతో దాదాపు 550 ఎకరాలకు ఫెన్సింగ్ వేశారు. శనివారం 80 శాతం పనులు పూర్తయ్యాయని, ఆదివారం పూర్తిగా ఫెన్సింగ్ వేస్తామని అధికారులు ప్రకటించారు.

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు**
రైతుల ముసుగులో అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల డీసీపీ యోగే శ్‌గౌతమ్ హెచ్చరించారు. రైతులు కదా అని ఓపిక పడితే పోలీసులపైనే కారం చల్లారని, దాడి వెనక ఎవరి హస్తం ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# నోటిఫికేషన్లు ఇచ్చారు.. (మొదటిపేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో రూ.4 కోట్లతో ప్రభుత్వం నిర్మిస్తున్న 'అందెశ్రీ స్మృతివనం' నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. "బీఆర్‌ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మా పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చింది. నిరుద్యోగుల తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ నియామక పత్రాలిచ్చాం. మేం అధికారం లోకి వచ్చిన తర్వాత అడ్డంకులన్నీ తొలగించి గ్రూప్–1 నిర్వహి ంచాం. ఎల్బీ స్టేడియం, శిల్పకళా వేదిక సాక్షిగా తల్లిదండ్రుల ముందు బిడ్డలకు నియామక పత్రాలు అందజేశాం. ఆ తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూశాం" అని వ్యాఖ్యానించారు. నిరుద్యోగులు మాయగాళ్ల వలలో పడవద్దని, ప్రభుత్వం ప్రతి ఉద్యోగ ఖాళీని భర్తీ చేసి నియామక పత్రాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. నిరుద్యోగిగా ఉన్న బిడ్డ కవితకు పదేళ్లపాటు పదవి ఇచ్చుకున్నారని, కానీ, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ మీకు గుర్తు రాలేదా? అని నిలదీశారు. "మా ప్రభుత్వంలో శంకరమ్మను, చాకలి ఐలమ్మ మనుమరాలిని మహిళా కమిషన్ సభ్యులుగా నియమించాం. కోదండరాంను ఎమ్మెల్సీగా చేసుకున్నాం. 9 మంది కవులను సన్మానించి కోటి రూపాయల నగదు బహుమతి ఇచ్చి గౌరవించుకున్నాం" అని వివరించారు. ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని, ఉద్యమంలో అన్నీ కోల్పోయిన వారిని గుర్తించి ఆర్థికంగా ఆదుకుంటున్నామని చెప్పారు. "తెలంగాణ సమాజం మీకేమి తక్కువ చేసింది? ఆస్తులు ఇచ్చింది. అంతస్తులు ఇచ్చింది. శ్రీమంతులను చేసింది. మరి తిరిగి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మీ నలుగురు కుటుంబ సభ్యులు ఏం చేశారని తెలంగాణ సమాజం అడుగుతోంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. దుబాయి పాస్‌పోర్టు బ్రోకర్‌ను ముఖ్యమంత్రిని, అమెరికాలో బాత్రూంలు కడిగిన ఆయన కొడుకును మంత్రిని చేసిందని చెప్పారు. బతుకమ్మ, బోనాలు వస్తే వసూళ్లు చేసే మీ చెల్లిని ఎమ్మెల్సీగా చేసింది కదా? అని ప్రశ్నించారు. చివరకు సారాలో సోడా పోసే సద్దకుని కొడుకును కూడా ఎంపీ చేశారని మండిపడ్డారు. "నేను ఉన్నంత వరకు.. ప్రజలతో మమేకమైనంత వరకూ నిన్నూ, నీ కుటుంబాన్ని ఈ తెలంగాణ తులసి వనంలో గంజాయి మొక్కను మొలకెత్తనివ్వను. నీకు, మాకు పోలికేంది? మీ దోపిడీని ప్రజలు ఇంకా మరిచిపోలేదు" అని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ సమాజం అంతా గమనిస్తోందని, నిజాంను దిగంతాలకు తరిమిన చరిత్ర ఈ గడ్డదని, తెలంగాణ చైతన్యం ముందు మీరెంతని మండిపడ్డారు. తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదని, మళ్లీ మీరు తెలంగాణను చెరబట్టలేరని, చెరబట్టాలని చూస్తే అందెశ్రీ పాటగా తిరిగి వస్తాడని చెప్పారు. తమ ప్రభుత్వం అందెశ్రీ, గద్దర్, సోనియా గాంధీ స్ఫూర్తితో పని చేస్తుందని, మీకు నిజాం, ఖాసిం రిజ్వీ స్ఫూర్తినా!? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై అహంకారపూరితంగా ప్రవర్తించారని, ప్రజా ప్రతినిధులపై కేసులు పెట్టారని, ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేశారని, ప్రజలను కట్టు బానిసలుగా మార్చాలనుకున్నారని గుర్తు చేశారు.' 'తెలంగాణ కోసం ఎంతో మంది అమరులయ్యారు. కల్వకుంట కుటుంబంలో ఒక్కరికైనా చేతి మీద గీత పడిందా!?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గంజికి గతి లేని వాళ్లకు బెంజి వచ్చిందని, వీరంతా ఇప్పుడు నిజాంల కంటే ఆస్తిపరులు ఎలా అయ్యారని నిలదీశారు. ఫామ్‌హచి?సలు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. "ప్రజా ప్రభుత్వం ఎందుకు పోవాలి? మీ కుటుంబం దోచుకునేందుకా? మీ కుటుంబ పదవుల కోసమా? మీరు మీ కుటుంబ సభ్యులు రికార్డు చేసుకోండి. రోజూ వినండి. 2034 వరకు ప్రజా ప్రభుత్వానిదే అధికారం. ఇదే భవిష్యత్తు. ఇదే చరిత్ర. మీకు గతమే తప్ప భవిష్యత్తు లేదు" అని పునరుద్ఘాటించారు. గజ్వేల్‌లో మిమ్మల్ని రాజకీయంగా సమాధి చేస్తామని శపథం చేశారు.

# ట్రంప్ కుటుంబమే లక్ష్యంగా.. (మొదటిపేజీ తరువాయి)

లక్ష్యంగా చేసుకుని ఏర్పాటు చేసిన ఒక భారీ బ్యానర్ ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. అమెరికా జాతీయ జెండాతో కప్పబడిన శవపేటికల పైన ట్రంప్ కుటుంబ సభ్యుల చిత్రాలను ముద్రించిన ఈ బ్యానర్ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతోంది. రగులుతున్న వైట్ హౌస్ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందించిన ఈ వివాదాస్పద హోర్డింగ్‌లో డోనాల్డ్ ట్రంప్‌తో పాటు ఆయన భార్య మెలానియా ట్రంప్, అలాగే ఐదుగురు పిల్లలు ఇవాంకా, డాన్ జూనియర్, ఎరిక్, టిఫానీ, బారన్ ట్రంప్‌ల ఫొటోలు ఉన్నాయి. దీనిపై పర్షియన్ భాషలో 'రక్తానికి రక్తం' అనే హెచ్చరిస్తూ రాశారు. ఇరాన్ బహిరంగంగా అమెరికా అధ్యక్షుడిని ఇలా బోర్డుల ద్వారా హెచ్చరించడం ఇది రెండోసారి. ఇంతకుముందు టెహ్రాన్‌లోని ఎంగెలాబ్ స్క్వేర్‌లో ట్రంప్ శవపేటికలో పడుకున్నట్లు ఉన్న మరో హోర్డింగ్‌ను కూడా ప్రదర్శించారు. అందులో ట్రంప్ జుట్టు చెదిరిపోయి, నల్లటి శవపేటికలో ఉన్నట్లు చిత్రీకరించారు. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూ షనరీ గార్డ్ కార్ప్స్ అనుబంధ సంస్థ అయిన 'ఔజ్ ఆర్ట్స్ అండ్ మీడియా ఆర్గనైజేషన్' ఈ భారీ హోర్డింగులను డిజైన్ చేసింది. గత కొంతకాలంగా అమెరికా–ఇజ్రాయెల్ కూటమి దళాలతో ఘర్షణలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేప్యంలో ఇరాన్ తన సైద్ధాంతిక, రాజకీయ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టెహ్రాన్‌లోని ప్రధాన కూడళ్లను, రద్దీ ప్రాంతాలను ఇలాంటి యుద్ధ స్మారక ప్రచార వేదికలుగా వాడుకుంటోంది. ఈ తాజా పరిణామం పశ్చిమాసియాలో మరింత అలజడికి దారితీసేలా కనిపిస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రభుత్వ శాఖల నుంచి..

(మొదటిపేజీ తరువాయి)

108 తరహాలో ప్రారంభించిన 'పవర్ అంబులెన్స్' సేవలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 21 సర్కిళ్ల పరిధిలో 168కి పైగా వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం, ఎర్రగడ్డలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వేగవంతమైన సేవలు అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దక్షిణ డిస్కమ్ సీఎండీ జితేశ్ వి.పాటిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత 30 నెలలుగా చేపట్టిన ప్రగతి కార్యక్రమాలు, తీసుకొచ్చిన సంస్కరణలు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో డీటీఆర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ఏఐ ఆధారిత సాంకేతికతను విద్యుత్ శాఖలో విస్తృతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు. ఇక రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ కొత్త బొగ్గు బ్లాక్‌లను సాధించి, తన ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇటీవల మైనింగ్ లీజు లభించిన తాడిచర్ల–2 బ్లాక్‌కు సంబంధించి నిర్ణీత కాలపరిమితిలో అన్ని అనుమతులు సాధించి, యుద్ధప్రాతిపదికన ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులను ఆదేశించారు.

## ఉప్పల్ భగాయత్ ఫేజ్-2లో

# బైక్ రేసర్ల వీరంగం



**హైదరాబాద్, జులై 18 :**
హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్ ఫేజ్–2 ప్రాంతంలో బైక్ రేసర్ల ఆగడాలు శ్రుతిమించిపోతున్నాయని స్థానికులు తెలిపారు. డీ–మార్ట్ సమీపంలోని వాసవి మెట్రోపోలిస్ ఎదురుగా ఉన్న విశాలమైన రహదారులపై కొందరు యువకులు అత్యంత వేగంతో బైక్ రేసింగ్ చేస్తూ ప్రమాదకర స్టంట్లకు పాల్పడుతు న్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సైలెన్సర్లు తొలగించిన బైక్‌లతో భారీ శబ్దాలు చేస్తూ రోడ్లపై హల్‌చల్ చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీ సమయంలోనే ఈ స్టంట్లు కొనసాగుతున్నాయని స్థానికులు చెబు తున్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధు లు, పాదచారులు ఈ చర్యలతో తీవ్ర అసౌక ర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో జీవిస్తు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనే బైక్ రేసర్లు తమ విన్యాసాలు ప్రదర్శించడం వల్ల రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు పేర్కొన్నారు. విశాలమైన రహదారు లను రేసింగ్ ట్రాక్‌లుగా మార్చుకుని నిర్లక్ష్య ంగా వాహనాలు నడపడం వల్ల అమా యకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యం లో ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఆ ప్రాంతంలో పెట్రోలింగ్‌ను మరింత పెంచా లని స్థానికులు డిమాండ్ చేశారు. సీసీటీవీ కెమెరాల ఆధారంగా బైక్ రేసర్లను గుర్తించి, మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదా లకు దారితీసే బైక్ రేసింగ్ ను అరికట్టేందుకు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు కోరారు. రోడ్లపై ఇలాం టి ప్రమాదకర విన్యా సాలతో పెద్ద ప్రమాదా లు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

# యువతకు అండగా ఉంటా..

(మొదటిపేజీ తరువాయి)



యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడాన్ని చూస్తూ ఊరుకోబోమని అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు బీఆర్‌ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో యువత ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం టీ హబ్, టీ వర్క్స్ వంటి సంస్థలను ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. వాటి ద్వారా ఎన్నో వినూత్న ఆవిష్కరణలకు అవకాశం కల్పించామని చెప్పారు. టీ హబ్‌లో రూపుదిద్దుకున్న స్కైరూట్ సంస్థ దేశ చరిత్రలో తొలిసారిగా ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించడం తెలంగాణ ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. పరిశ్రమలను రాష్ట్రంలో నిలబెట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు తెలంగాణ నుంచి పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని, దీనిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రయోజనాల గురించి మాట్లాడితే ప్రాంతీయ వాదమని విమర్శించడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు, పెట్టుబడులు, పరిశ్రమలు అత్యంత కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో ఏర్పాటైన పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. యువ సంగ్రామ సదస్సులో పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువత సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ హామీల అమలుపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కేటీఆర్ తెలిపారు.

# ప్రయాణిస్తున్న బస్సులో మంటలు

**డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం**

**23 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడిన ఘటన**

**బస్సు పూర్తిగా దగ్ధం.. కారణాలపై దర్యాప్తు**



**చెన్నై, జూలై 18:**
తమిళనాడు రాజధాని చెన్నై నుంచి మధురైకి వెళ్తున్న ఓ ప్రైవేటు స్లీపర్ కోచ్ బస్సులో శనివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పెరంబలూరు జిల్లాలోని చెన్నై--తిరుచిరాపల్లి జాతీయ రహదారిపై బస్సు ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బస్సులో నుంచి పొగ, మంటలు వస్తున్న విషయాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై వాహనాన్ని రహదారి పక్కకు నిలిపివేశారు. అనంతరం బస్సులో ఉన్న ప్రయాణికులందరినీ వేగంగా కిందకు దింపి సురక్షిత ప్రాంతానికి తరలించారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 23 మంది ప్రయాణికులు ఉన్నారు. వారంతా సురక్షితంగా బయటపడగా, ఎవరూ గాయపడకపోవడం ఊరటనిచ్చింది. కొన్ని క్షణాల ఆలస్యం జరిగినా ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉండేదని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతై దగ్ధమైంది. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వాహనం పూర్తిగా కాలిపోయింది. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక లోపమా, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమా అనే కోణాల్లో విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో కాలిపోయిన బస్సును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. డ్రైవర్ అప్రమత్తత వల్ల 23 మంది ప్రయాణికుల ప్రాణాలు సురక్షితంగా నిలిచాయని స్థానికులు ప్రశంసించారు.

# అనుమానిత ఉగ్రవాదుల కేసులో ఏటీఎస్ సంచలన విషయాలు వెల్లడి..



అహ్మదాబాద్: గుజరాత్‌లో శుక్రవారం జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏటీఎస్ తాజాగా సంచలన విషయాలను వెల్లడించింది. దేశంలో భారీ దాడులకు నిందితులు పథకం రచించినట్లు తెలుపుతూ.. కేసు దర్యాప్తునకు సంబంధించిన పలు కీలక విషయాలను వెల్లడించింది. అరెస్టయిన నిందితుల్లో ఇద్దరు జమ్మూకశ్మీర్‌కు వెళ్లి శిక్షణ తీసుకున్నట్లు ఏటీఎస్ అధికారులు తెలిపారు. ఏకే-47 అసాల్ట్ రైఫిల్ వినియోగం, పేలుడు పదార్థాలు, విషవాయువుల తయారీ సహా మొత్తం 40 రకాల ఉగ్ర నైపుణ్యాల్లో శిక్షణ తీసుకున్నట్లు వెల్లడించారు. వీటిల్లో ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన బాంబుల తయారీతో పాటు, సాధారణ సేంద్రియ పదార్థాలను ఉపయోగించి ప్రాణాంతక కార్బన్ మోనాక్సైడ్ వాయువును తయారు చేసే విధానాలనూ వీరు నేర్చుకున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న అబ్దుల్లా అనే హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ ఉగ్ర మాడ్యూల్ కార్యకలాపాలు సాగినట్లు గుర్తించామన్నారు. స్థానికంగా తమ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు నిందితులు వడోదరకు వెళ్లి ఓ కశ్మీరీ యువకుడిని సంప్రదించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ ఉగ్రకార్యకలాపాలకు అవసరమైన లాజిస్టిక్ ఏర్పాట్లలో భాగంగానే ఈ సమావేశం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. మరోవైపు, ఈ ఉగ్ర ముఠా ఇప్పటికే ఎనిమిది వేర్వేరు ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షల అనంతరం సోడియం ఫాస్ఫేట్, వైర్లు తదితర కీలక సామగ్రిని చెత్తకుండీల్లో పడేసినట్లు గుర్తించామన్నారు. ఫోరెన్సిక్ బృందాలు వాటిని స్వాధీనం చేసుకుని శాస్త్రీయ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, విదేశీ హ్యాండ్లర్ నుంచి రూ.3 లక్షల నిధులు అందుకున్న నిందితులు.. ఓ కారు, ద్విచక్రవాహనాన్ని కొనుగోలు చేసి రెక్కీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లోని గార్డెన్ తరహా హోటల్‌ను ప్రధాన లక్ష్యంగా ఎంచుకుని పేలుళ్లు జరిపేందుకు ప్రణాళిక వేసినట్లు వివరించారు. ఈ మేరకు నిందితులు హోటల్‌ను పరిశీలిస్తున్న సమయంలోనే ఏటీఎస్ వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితుల స్థావరాలపై నిర్వహించిన సోదాల్లో 43 జిహాదీ పుస్తకాలు, డిజిటల్ మాన్యువల్‌లను స్వాధీనం చేసుకున్నారని అధికారులు వెల్లడించారు. ఖడియాసన్‌లోని ఓ మదర్సాలో ప్రధాన నిందితుడైన అమీన్ షేరా.. యువతను తీవ్రవాద భావజాలం వైపు ఆకర్షించేందుకు వీటిని ఉపయోగిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ కేసులో విదేశీ ఉగ్ర సంస్థలతో ఉన్న సంబంధాలు, నిధుల లావాదేవీలు, స్థానికంగా సహకరించిన వ్యక్తుల పాత్రపైనా దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. వివరాలు వెల్లడించిన అనంతరం నిందితులను మెహసానా జిల్లాలోని కడి కోర్టులో ఏటీఎస్ అధికారులు హాజరుపరిచారు.

# చరిత్ర సృష్టించిన విక్రమ్-1

## స్కైరూట్ బృందాన్ని ప్రశంసించిన ప్రధాని



**హైదరాబాద్, జులై 18:**
భారత తొలి ప్రైవేటు అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రయోగం విజయవంతమైన వెంటనే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ బృందంతో ఫోన్‌లో మాట్లాడి, వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు మోదీ. ఈ ప్రయోగాన్ని తాను ప్రత్యక్షంగా వీక్షించినట్టు చెప్పిన ఆయన.. ఈ ఘనత దేశానికి గొప్ప విజయమని అభివర్ణించారు. భారత అంతరిక్ష ప్రయాణంలో ఇదో కీలక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. 'ప్రయోగాన్ని నేను ప్రత్యక్షంగా వీక్షించాను. దీని వెనుక ఎందరో యువ ఇంజినీర్ల శ్రమ దాగుంది. మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. ఇది ఆరంభం మాత్రమే. ఈ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి' అని స్కైరూట్ టీమ్‌ను ప్రోత్సహించారు మోదీ. ఈ సందర్భంగా స్కైరూట్ ఏరోస్పేస్ శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం త్వరలో తనను కలవాలని ఫోన్ ద్వారా ఆహ్వానించారు. అంతరిక్ష రంగంలో భారత్ స్వావలంబన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఈ ప్రయోగం ప్రపంచానికి చాటిచెప్పిందని మోదీ అభిప్రాయపడ్డారు. 'అంతరిక్ష రంగంలోనూ భారత్ ఆత్మనిర్భర్‌గా ఎదగగలదని మీరు ప్రపంచానికి నిరూపించారు' అని ప్రధాని కొనియాడారు. 'విక్రమ్-1'లో తన 'వందేమాతరం' సందేశంతో కూడిన కార్డును కూడా పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన శుభాకాంక్షలు సహా ఆ సందేశం కూడా అంతరిక్షంలోకి చేరడం గర్వకారణమన్నారు. 'ఈ ప్రయోగం ద్వారా 'వందేమాతరం' సందేశం మరింత ఉన్నత స్థాయికి చేరి అంతరిక్షంలోనూ మార్మోగింది' అని మోదీ వ్యాఖ్యానించారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు 'మిషన్ ఆగమన్' పేరిట చేపట్టిన 'విక్రమ్-1' రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిర్ణీత సమయం కంటే 35 నిమిషాలు ఆలస్యంగా ప్రయోగం చేపట్టినప్పటికీ.. అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేయడంతో భారత ప్రైవేటు అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఈ తొలి కక్ష్య ప్రయోగంలో గ్రహ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థల సాంకేతిక పేలోడ్‌లు సహా స్కైరూట్ రూపొందించిన స్కోప్ ప్లాట్‌ఫామ్‌నూ పరీక్షించారు. అలాగే 'కాస్మిక్ బ్లూమ్' పేరిట ల్యాబ్‌లో తయారైన వజ్రం, భారత శాస్త్రవేత్తలకు అంకితమైన సూక్ష్మ కళాఖండం, రాకెట్ నిర్మాణంలో పాల్గొన్న ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల సంతకాలతో కూడిన ప్రత్యేక పేలోడ్‌లనూ కక్ష్యలోకి పంపారు.

## హోటల్ లిఫ్ట్‌లో చిక్కుకున్న శశి థరూర్..

### అరగంట తర్వాత సురక్షితంగా బయటకు..

కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేరళం రాజధాని తిరువనంతపురంలోని ఓ ప్రైవేట్ హోటల్ లిఫ్ట్‌లో కొంతసేపు చిక్కుకుపోయారు. లిఫ్ట్ అకస్మాత్తుగా ఆగిపోవడంతో ఆయనతో పాటు మరికొందరు అరగంట పాటు అందులోనే ఉండిపోయారు. సమాచారం అందుకున్న కేరళం ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు శశి థరూర్ తిరువనంతపురంలోని రోటరీ క్లబ్ ఆఫ్ త్రివేండ్రం ఈస్ట్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు శుక్రవారం సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌కు వెళ్లారు. ఆరో అంతస్తుకు వెళ్లేందుకు లిఫ్ట్ ఎక్కిన కొద్ది సేపటికే అది మధ్యలో నిలిచిపోయింది. ఆయనతో పాటు మొత్తం ఏడుగురు లిఫ్ట్‌లో చిక్కుకుపోయారు. హోటల్ సిబ్బంది మొదట లిఫ్ట్‌ను తెరవడానికి ప్రయత్నించినా సాధ్యపడలేదు. దీంతో వారు ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్‌కు సమాచారం అందించారు రెస్క్యూ సిబ్బంది ప్రత్యేక హైడ్రాలిక్ స్ప్రెడర్ పరికరాన్ని ఉపయోగించి లిఫ్ట్ తలుపులు తెరిచి శశి థరూర్‌తో పాటు మిగిలిన వారందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మొత్తం 15 నుంచి 30 నిమిషాల పాటు శశిథరూర్ లిఫ్ట్‌లో చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. రక్షణ చర్యలు పూర్తయ్యాక శశి థరూర్ చిరునవ్వుతో లిఫ్ట్ నుంచి బయటకు వచ్చారు.

# బండి సంజయ్, ఈటల మధ్య కుదిరిన సయోధ్య



**హైదరాబాద్, జులై 18:**
తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి.. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. భేటీ అనంతరం మీడియా ముందుకు బీజేపీ నేతలు.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై మోదీ ప్రత్యేక చొరవ చూపారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి..

### సిరా లాంటి ద్రవం చల్లిన మహిళ..



ఢిల్లీ: కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై సిరా లాంటి ద్రవంతో ఓ మహిళ దాడి చేసింది. జంతర్ మంతర్ వద్ద దీప్కే తన మద్దతుదారులతో సమావేశం నిర్వహించి ప్రసంగిస్తుండగా ఈ ఘటన జరిగింది. గుర్తుతెలియని మహిళ వారి సమావేశంలోకి ప్రవేశించి అతనిపై దాడికి పాల్పడింది. దీంతో దీప్కే మద్దతుదారులు మహిళ వైపు ఒక్కసారిగా దూసుకెళ్లడంతో జంతర్ మంతర్ వద్ద కాసేపు గందరగోళం నెలకొంది. అయితే, మహిళ ఎవరు? దాడి వెనుక ఉన్న ఉద్దేశం ఏంటనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. సోనమ్ వాంగ్ చుక్ దీక్ష భగ్నం తర్వాత తాను కూడా నిరశనకు దిగుతానని దీప్కే ప్రకటించిన కాసేపటికే అతనిపై ఈ దాడి జరిగింది. ఘటన అనంతరం ఎక్స్ వేదికగా దీప్కే స్పందించారు. దాడికి సంబంధించిన వీడియోను పోస్టు చేస్తూ 'నీలం నా రంగు... జై భీమ్!' అని ఆయన పేర్కొన్నారు. కాగా, శనివారం సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. 21వ రోజుకు చేరుకున్న నిరశన దీక్షను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థుల ప్రశ్నపత్రాల లీక్ ఘటనలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ ఆధ్వర్యంలో వాంగ్‌చుక్ నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జూన్ 28 నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టడంతో ఆయన దాదాపు 9.5 కిలోల బరువు తగ్గారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి దీక్షను భగ్నం చేశారు. ఈ ఘటన అనంతరం గంటల వ్యవధిలోనే అభిజీత్ దీప్కేపై మహిళ దాడి చేసింది.


## ఆమిర్ ఖాన్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో బెదిరింపు..

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమిర్‌కు సోషల్ మీడియా ద్వారా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో ఓ బెదిరింపు సందేశం వచ్చినట్టు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ బెదిరింపు సందేశంలో ఆమిర్ ఖాన్ మూడో వివాహాన్ని ప్రస్తావిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. అయితే, ఈ పోస్టులు, ఆడియోల ప్రామాణికతను ఇప్పటివరకు పోలీసులు ధ్రువీకరించలేదు అర్జు బిష్ణోయ్, టైసన్ బిష్ణోయ్ పేర్లతో విడుదలైన ఆ సోషల్ మీడియా పోస్టు, ఆడియోలో ఆమిర్ ఖాన్ మూడో వివాహాన్ని లవ్ జిహాద్‌గా అభివర్ణిస్తూ, అలాంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. ఆమిర్ తన చర్యలకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని కూడా ఆ సందేశంలో పేర్కొన్నట్లు సమాచారం. ఇటీవల ఆమిర్ ఖాన్, గౌరీ స్ప్రాట్‌ను వివాహం చేసుకోవడంతో కొందరు రాజకీయ నాయకులు, మతపరమైన సంస్థలు విమర్శలు గుప్పించాయి. మహారాష్ట్ర మంత్రి నితేశ్ రాణే కూడా ఈ వివాహంపై వ్యాఖ్యలు చేస్తూ.. 'లవ్ జిహాద్' అంశాన్ని ప్రస్తావించారు ఈ వివాదాలపై ఇప్పటికే ఆమిర్ ఖాన్ స్పందించారు తన వివాహాల్లో మత మార్పిడి జరగలేదని స్పష్టం చేశారు. తన మాజీ భార్యలు రీనా దత్తా, కిరణ్ రావు, అలాగే ప్రస్తుత భార్య గౌరీ స్ప్రాట్ ఎవరూ తమ మతాన్ని మార్చుకోలేదని తెలిపారు. తమది అన్ని మతాలను గౌరవించే కుటుంబమని చెప్పారు. కాగా, తాజాగా ఆమిర్‌కు వచ్చిన ఈ బెదిరింపు వ్యవహారంపై అధికారిక పోలీసు ప్రకటన లేదా దర్యాప్తు వివరాలు వెలువడలేదు.



# నా దృష్టిలో వారే నిజమైన సూపర్‌స్టార్స్

సోషల్ మీడియాలో ట్రోలింగ్ కారణంగా గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, మౌనంగా భరించిన బుట్టబొమ్మ పూజా హెగ్డే, తాజాగా నోరు విప్పింది. తనపై వస్తున్న నెగెటివిటీకి చెక్ పెడుతూ, ట్రోలర్స్‌కి సరైన సమాధానం ఇచ్చింది. 'నాకు ఇన్‌స్టాలో 30 మిలియన్ల కంటే ఎక్కువమంది ఫాలోవర్లున్నారు. అంతమాత్రాన నా సినిమా విడుదలైతే వారంతా టికెట్లు కొంటారని అనుకోవడం పొరపాటు. సోషల్ మీడియా ఫాలోయింగ్ అనేది జస్ట్ నంబర్ అంతే. అది సినిమా విజయంపై ఏ మాత్రం ప్రభావం చూపలేదు. ఇండస్ట్రీలో కొంతమందికి సోషల్ మీడియాలో కేవలం 5 మిలియన్ల ఫాలోవర్లే ఉంటారు. కానీ థియేటర్లలో వారికి ఉండే క్రేజ్ నెక్ట్స్ లెవల్. వారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల కలెక్షన్లు రాబడతాయి. నా దృష్టిలో వారే నిజమైన సూపర్‌స్టార్స్. దీన్ని బట్టి నేను చెప్పేదేంటంటే.. నాలాంటి హీరోయిన్లకు ప్రేక్షకులే ముఖ్యం. ఏమాత్రం ఉపయోగం లేని ఇన్‌స్టా ఫాలోవర్స్ కాదు' అంటూ ఘాటుగా స్పందించింది పూజా హెగ్డే.



# డ్యాన్స్.. నా ఫిట్‌నెస్ మంత్రం

బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్. దక్షిణాది చిత్రసీమలో మరో అడుగు వేసింది. దేవరతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ.. 'పెద్ది'తో పెద్ద సక్సెస్ తన బుట్టలో వేసుకుంది. ఈ చిత్రంలో అందం, అభినయంతో సత్తా చాటింది. ఈ సందర్భంగా జగదేకవీరుడి కుమారుడితో జతకట్టిన ఈ అతిలోక సుందరి కుమార్తె పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి. చాలామంది కాలక్షేపం కోసం డ్యాన్స్ నేర్చుకుంటారు. నేను ఇష్టంతో నేర్చుకున్నాను. నాకు డ్యాన్స్ అంటే ఒక ఎమోషన్. శాస్త్రీయ నృత్యం అంటే మహా ఇష్టం. కథక్ నేర్చుకున్నాను. ఇప్పటికీ నృత్య సాధన కొనసాగిస్తూనే ఉన్నా. ఇది నాకు శారీరక ఫిట్‌నెస్‌తో పాటు మానసిక ఆరోగ్యాన్ని అందించింది. ఎవరైనా బరువు తగ్గాలనుకుంటే రామ్‌చరణ్‌తో కలిసి డ్యాన్స్ చేస్తే చాలు.. సింపుల్‌గా వెయిట్‌లాస్ అవుతారు. మేము మూడు, నాలుగురోజులపాటు సాంగ్ షూటింగ్ చేసినప్పుడు చివరిరోజు డ్యాన్సర్లందరూ స్లిమ్‌గా అయినట్లు నాకు అనిపించింది. అంతలా డ్యాన్స్ చేసేస్తారు. తన వేగాన్ని అందుకోవడం అంత ఈజీ కాదు. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో డీప్‌ఫేక్, ఏఐ ఆధారిత ఫొటోలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి ఘటన 15 ఏళ్ల వయస్సులో నాకే ఎదురైంది. ఇంటర్నెట్‌లో లోపించిన నైతికత ఆ క్షణంలో నాకు తెలిసొచ్చింది. ఆ పీడకల ఇప్పటికీ నన్ను వెంటాడుతూనే ఉంది. మా అమ్మ సినీ ఇండస్ట్రీలో ఒక తారలా మెరిసింది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా అద్భుతమైన పాత్రల్లో అలరించింది. అందుకే ఆమెకు అభిమాని కానివారంటూ ఎవరూ ఉండరు. నేను కూడా ఆమె అభిమానినే. అమ్మకు తగిన వారసురాలు అనిపించుకునే ప్రయత్నం చేస్తాను. వ్యక్తిగత జీవితాన్ని చెప్పుకొంటే కూడా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టి కొంతమంది పైశాచిక అనందాన్ని పొందుతున్నారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని నా జీవితంలో ఎదురైనా ఓ బాధాకరమైన విషయాన్ని బహిరంగంగా మాట్లాడాను. ఆ సమయంలో మానసికంగా చాలా కుంగిపోయి, కొంతకాలం మద్యం వైపు మళ్లిన విషయాన్ని కూడా నిజాయతీగా చెప్పాను. దానికి కూడా తప్పుడు ప్రచారం చేశారు. పాడ్‌కాస్ట్ నిర్వాహకులు స్పష్టత ఇచ్చేలోపు ఆ అబద్ధం ప్రపంచమంతా పాకిపోయింది. నాకు తెలుగు రాకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడ్డాను. పెద్ది షూటింగ్ ప్రారంభంలో తెలుగు డైలాగులు చెప్పడానికి పెద్ద పెద్ద కసరత్తులే చేశాను. ఆ టైంలో రామ్‌చరణ్ నాకు ఎంతో సహకరించారు. డైలాగులు నేర్పిస్తూ నాలోని కంగారును పోగొట్టారు. ఆయన సెట్‌లో బుద్ధుడిలాగా ప్రశాంతంగా ఉంటారు. టాలీవుడ్‌లో ఇది రెండో సినిమా అయినా రామ్‌చరణ్ సహకారం వల్లే నా నటన మెరుగైంది.



## మళ్లీ అలాంటి పాత్రల కోసం ఎదురుచూస్తున్నా..

### మనసులోని కోరిక బయటపెట్టిన కీర్తి సురేశ్

ఖవవతీష్ట్రం రాబతీవంష్ట్ర । దక్షిణాది చిత్రసీమలో అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కథానాయిక కీర్తి సురేశ్. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తాజాగా తన సినీ ప్రయాణం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా 'మహానటి'లాంటి పాత్రలు మళ్లీ చేయాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేశ్, తన కెరీర్‌లో అత్యంత కీలకమైన చిత్రంగా నిలిచిన 'మహానటి' గురించి మాట్లాడారు. ఆ సినిమా తన జీవితాన్ని పూర్తిగా మార్చేసిందని, నటిగా తనకు కొత్త గుర్తింపును తీసుకొచ్చిందని చెప్పారు. ఇప్పటికీ ఆ చిత్రాన్ని గుర్తు చేసుకుంటే ఎంతో భావోద్వేగానికి గురవుతానని తెలిపారు.

దివంగత మహానటి సావిత్రి జీవితకథ ఆధారంగా తెరకెక్కిన 'మహానటి' చిత్రంలో నటించే అవకాశం వచ్చినప్పుడు మొదట చాలా భయపడ్డానని కీర్తి గుర్తుచేసుకున్నారు. కెరీర్ ప్రారంభ దశలోనే అంతటి గొప్ప నటీమణి పాత్రను పోషించడం చాలా పెద్ద బాధ్యతగా భావించానన్నారు.

### అభిమానులను హెచ్చరించిన

## హీరోయిన్ మీనాక్షి చౌదరి

'లక్కీ భాస్కర్' సినిమా ఘనవిజయంతో టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక మీనాక్షి చౌదరి తాజాగా ఒక పెద్ద సైబర్ మోసంపై స్పందించారు. తన పేరుతో కొందరు కేటుగాళ్లు ప్రజలను, అభిమానులను బురిడీ కొట్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆమె గుర్తించారు. తనలా నటిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తి వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా బయటపెడుతూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సదరు నకిలీ వ్యక్తి వాడుతున్న ఫోన్ నంబర్‌ను స్క్రీన్ షాట్ తీసి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో మీనాక్షి పోస్ట్ చేశారు. ఈ నంబర్ నుండి ఎవరికైనా మెసేజ్‌లు లేదా ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని, వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయాలని కోరారు. అది తన నంబర్ కాదని స్పష్టం చేసిన ఆమె, ఈ మోసాన్ని సకాలంలో గుర్తించి తన దృష్టికి తీసుకువచ్చిన నెటిజన్లకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక సినిమాల విషయానికి వస్తే, మీనాక్షి చౌదరి ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. అందులో ముఖ్యంగా అక్కినేని నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న 'వృషకర్మ' చిత్రంపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ దండు దర్శకత్వంలో మైథలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

